గ్రూప్స్ నిర్వహణకు సన్నద్ధం కావాలి

- తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్18: జిల్లాలో గ్రూప్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రూప్స్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై హైదరాబాద్ నుంచి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ, డీసీపీ (అడ్మిన్)రాజు పాల్గొన్నారు. గ్రూప్ -2, 3 పరీక్షల నిర్వహణకు జిల్లాలో చేయాల్సిన ఏర్పా ట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను గుర్తించామని, జిల్లా నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ , పోలీస్ నోడల్ అధికారిగా డీసీపీ(అడ్మిన్) రాజును నియమించామని వివరించారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. వీసీలో ఏసీపీ ప్రతాప్, సూపరింటెండెంట్ బండి ప్రకాశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గృహోపకరణాలు దగ్ధం

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్18. తొగర్రాయిలో పిడుగుపాటకు ఇంట్లోని టీవి, విద్యుత్ మోటర్, ఫ్యాన్లు దగ్ధమైనట్లు బాధితుడు ఊట్కూరి శ్రీనివాస్ గౌడ్ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డికి శుక్రవారం వినతి ప్రతం ఇచ్చారు. పిడుగుపాటుకు ఇంటిపై ఉన్న సైడ్ వాల్ కూలిందని వివరించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరాడు

జాబ్ గ్యారెంటీ ఏటీసీ కోర్సులపై విస్తృత ప్రచారం

- పెద్దపల్లి, రామగుండం ఐటీఐలలో కేంద్రాలు
- ఒక్కో సెంటర్‌లో 6 కోర్సుల్లో 172 సీట్లు
- 30 వరకు అడ్మిషన్ల ప్రక్రియ
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, అక్టోబర్18: జాబ్ గ్యారెంటీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) కోర్సులపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్రానికి 65 ఏటీసీ(అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్)లు మంజూరు కాగా, మొదటి దశలో 25 కేంద్రాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, రామగుండం ప్రభుత్వ ఐటీఐల్లో ఏటీసీ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఒక్కో కేంద్రంలో 6 కోర్సుల్లో 172 సీట్ల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఏడాది కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్ కోర్సులు, రెండేళ్ల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చుయల్ వెరిఫైర్(మెకానికల్), అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులు ఉన్నాయని వివరించారు. పెద్దపల్లి ఏటీసీ కేంద్రంలో 172 సీట్లకు 110 సీట్లు, రామగుండం ఏటీసీ కేంద్రంలో 172కు 35 సీట్లు నిండాయని తెలిపారు. అడ్మిషన్ కోసం iti.telangana.gov.in ఆన్‌లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లు, 10వ తరగతి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుతో పెద్దపల్లి ఐటీఐ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 30 వరకు అడ్మిషన్లు పొందవచ్చునని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, పెద్దపల్లి, రామగుండం ఐటీఐ ప్రిన్సిపాళ్లు వెంకట్‌రెడ్డి, సురేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

జిల్లాలోని పిల్లల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమగ్ర పిల్లల సంరక్షణ పథకం అమలుపై కలెక్టరేట్‌లో శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని అనాథ పిల్లలు, దివ్యాంగులు, మానసిక దివ్యాంగులను గుర్తించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాను 3 విభాగాలుగా విభజించాలన్నారు. 6 -10వ తరగతి వరకు చదువు మానేసిన పిల్లలను గుర్తించి మరోసారి వారికి చదువుకునే మార్గం చూపాలన్నారు. అలాగే 10వ తరగతి పాసైన పిల్లలకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కేంద్రాల్లో వివిధ కోర్సులలో శిక్షణ అందించాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, డీసీపీవో కమలాకర్, జిల్లా కో -ఆర్డినేటర్ అరుణ, ఎఫ్ఆర్‌వో స్వర్ణలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూ సేకరణపై దృష్టి సారించాలి

సింగరేణి కింద చేపట్టాల్సిన భూసేకరణ పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సింగరేణి ఆర్జీ-2, 3, ఎన్టీపీసీ పరిధిలో పెండింగ్ భూ సేకరణపై ధికారులతో సమీక్షించారు. ఆర్జీ-3 పరిధిలో రామగిరి మండలం బుధవారంపేట లో 88 .20 ఎకరాలు, పెద్దంపేటలో పెండింగ్ ఉన్న 1.12 ఎకరాల భూమిని త్వరగా సేకరించాలని సూచించారు. సింగరేణి జీఎంలు నారాయణ, సునీత,రామగిరి తహసీల్దార్ రాంచందర్‌రావు, అధికారులు సునీత, తిరుపతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

కార్మికుల పొట్టకొడుతున్న కాంగ్రెస్

- కాంట్రాక్టర్లతో యాజమాన్యం కుమ్మక్కు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి, అక్టోబర్ 18 : కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట కొడుతున్నదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. సెంటినరీకాలనీలో శుక్రవారం ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా పంచుతున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఎంత మందికి డబ్బులు ఇచ్చిందో వెల్లడించాని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ రూ. 5వేల చొప్పున లాభాల వాటా పంచితే ఇప్పటి వరకు ఆర్జీ-2 పరిధిలోని సుశీ హైటెక్ కార్మికులు, ఆర్జీ-3 పరిధిలోని జెమ్కో కార్మికులకు ఎందుకు అందలేదని ప్రశ్నించారు. ఓబీ కంపెనీ ఎన్ని నెలలు కాంట్రాక్ట్ నిర్వహిస్తే, నెలకో మస్టర్ చొప్పున కార్మికులకు వేతనం చెల్లించడం ఆనవాయితీ ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కంపెనీ సుశీ హైటెక్ ఆర్జీ-2లో సుమారు 700 మంది కార్మికులకు 36 రోజుల వేతనం ఎగవేసినా ఇక్కడి ప్రజాప్రతినిధులు ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించారు. మరోవైపు సుశీ హైటెక్ , ఇన్ ప్రా, వీ9 పేరుతో కోమటి రెడ్డి కుటుంబం సింగరేణిని హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తుంటే, ఇక్కడి మంత్రి వారికి సహకరిస్తున్నాడని ఆరోపించారు. రామగుండం ఎమ్మెల్యే కొంత వరకు కార్మికుల పక్షాన ప్రయత్నం చేయగా, ఇక్కడి మంత్రి అడ్డుకున్నట్లు తెలిసిందన్నారు. సుశీ కాంట్రాక్ట్ కార్మికులకు 36 రోజుల వేతనాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఇప్పించాలని, యాజమాన్యం బేషరతుగా అందరికీ రూ. 5 వేల లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ , రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు మేదరవేని కుమార్ యాదవ్ , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు తగరం శంకర్‌లాల్ , దేవ శ్రీనివాస్ , బుర్ర శంకర్ గౌడ్ , గాజుల ప్రసాద్ , రొడ్డ శ్రీనివాస్ , దామెర శ్రీనివాస్ , సైండ్ల సత్యం, కాట అనిల్ పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై బైఠాయించిన ఏబీవీపీ నాయకులు

స్కాలర్‌షిప్ మా హక్కు

- ఫీజురీయింబర్స్‌మెంట్ ప్రభుత్వ భిక్ష కాదు
- బకాయిలు విడుదల చేయండి
- లేదంటే సెక్రటేరియెట్‌ను ముట్టడిస్తాం
- ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 18: ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ భిక్ష కాదని, అవి విద్యార్థుల హక్కని ఏబీవీపీ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ₹7,800కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయి నిధులు వెంటనే మంజూరు చేయకుంటే సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోవడం లేదని, కనీసం విద్యాశాఖకు మంత్రి లేకపోవడం బాధాకరమన్నారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజు బకాయిల కోసం రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇక్కడ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయితేజ, అజయ్, ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ ఓమేశ్, ఎస్ఎఫ్డీ జిల్లా కన్వీనర్ రిషి, నగర కార్యదర్శులు అరవింద్, వంశీ, నాయకులు సందీప్, గణేశ్, విక్రాంత్, దినేశ్ పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

ధర్మారం,అక్టోబర్18 : పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బీ శంకర్ సూచించారు. ఖిలా వనపర్తి వెటర్నరీ ఉప కేంద్రంలో శుక్రవారం పశువులకు గాలికుంటు నివారణకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పశువుల్లో గాలికుంటు నివారణకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. శిబిరాల్లో తమ ఆవులు, బర్రెలకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అజయ్ కుమార్, ఇబ్రహీం షరీఫ్, వీఎల్వోలు, జేవీవోలు, గోపాల మిత్రలు పాల్గొన్నారు

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్18: అల్లీపూర్‌లో 187, చిన్నబొంకూర్‌లో 127 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు రఘుపతి రెడ్డి, కుమారస్వామి తెలిపారు. గ్రామాల వారీగా ఏర్పాట చేస్తున్న పశు వైద్య శిబిరాలను పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో గోపాల మిత్రలు, పశువైద్య సిబ్బంది, రైతులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్18: గంగారంలో 638, చిన్నరాత్‌పల్లిలో 82 పశువులకు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి సురేశ్ తెలిపారు. శనివారం ఇద్దాపూర్‌లో పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శైలజ, సిబ్బంది సురేందర్, సదయ్య, రమేశ్, పాషా ఉన్నారు.

డీసీఎస్‌ను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పాలి

పెద్దపల్లి, అక్టోబర్18: కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్)ను ఇతర రాష్ట్రాల మాదిరిగా ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సర్వే సాధ్యం కాదని ఏఈవోలు చెబుతున్నా వ్యవసాయ శాఖ పట్టించుకోవడం లేదన్నారు. సర్వే తప్ప మిగితా విధులు నిర్వహిస్తున్న తమను గత 25 నుంచి గైర్హాజరు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రకాశ్, వ్యవసాయ అధికారులు ప్రమోద్, శ్రీకాంత్, నాగార్జున, సతీశ్, రామకృష్ణ, ఏఈవోల జేఏసీ అధ్యక్షుడు వినయ్ కుమార్, ఏఈవోలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే కాంట్రాక్ట్ కార్మికులకు గౌరవం

మాట్లాడుతున్న నాయకులు

పాలకుర్తి, అక్టోబర్18: కేశోరాం సిమెంట్ కర్మాగారంలో గుర్తింపు కాంట్రాక్టు కార్మిక సంఘం ఎన్నికల్లో, విజయం సాధించిన బీఆర్ఎస్ ప్యానల్ అధ్యక్షుడు కౌశిక హరి నాయకత్వంలో నాలుగు నెలల కాలంలో అనేక డిమాండ్లు సాధించినట్లు కార్మిక విభాగం నాయకులు తెలిపారు. శుక్రవారం కర్మాగారం వద్ద విలేకరులతో మాట్లాడారు. గతంలో కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ విషయంలో అనేక అవకతవకలు జరిపాగాయనారు. ఈసారి సీనియర్టీ ప్రకారం 18 మంది కాంట్రాక్టు కార్మికులకు బేసిక్ రేట్ పర్మినెంటు చేయించిన కార్మిక నాయకుడు కౌశికహరితోపాటు, కేశోరాం యాజమాన్యానికి ముల్కల కొమురయ్య కృతజ్ఞతలు తెలిపారు. పలు కారణాలతోపాటు, ప్రమాదాలు, అనారోగ్యంతో విధులకు గైర్హాజరై ఉద్యోగం కోల్పోయిన ఆరుగురు కాంట్రాక్టు కార్మికులకు తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో కార్మికసంఘం ప్రధానకార్యదర్శి మాదాసు శ్రీనివాస్, బత్తిని సతీశ్ గౌడ్, పెరుమాండ్ల రమేశ్ గౌడ్, దాడి బాపు, బైరం మల్లయ్య, తీగల తిరుపతి, బైరీ రామకృష్ణ, సాదిక్, కొమురయ్య, పూసల ప్రసాద్, సత్యనాఆరయణ, వెంకటేష్, కండే స్వామి, దారవేణిగణేష్, నాగరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అన్నయ్యగౌడ్

అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్, అక్టోబర్ 18 : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుల్తానాబాద్‌కు చెందిన అంతటి అన్నయ్యగౌడ్‌ను నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశ్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. అన్నయ్యగౌడ్ ఎన్ఎస్‌యూఐ కార్యకర్తగా చేరారడు. సుల్తానాబాద్ సర్పంచ్‌గా సేవలు అందిస్తూనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. తన నియమాకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే విజయరమణరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రచారం చేయాలి

మాట్లాడుతున్న డీఏఈఓ తూము రవీందర్

మంథని, అక్టోబర్ 18: ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విస్తృతంగా ప్రచారం చేయాలని డీఏవో తూము రవీందర్ సూచించారు. పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఓటరు నమోదుపై మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతీసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. పది మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు, ఆయా పార్టీల నాయకులు లక్ష్మణ్, శశిభూషన్‌కాచే పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 18: జిల్లా ఇన్‌చార్జి సంక్షేమశాఖ అధికారిగా పీ వేణుగోపాల్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రావుకు కార్యాలయ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ రవూఫ్ ఖాన్, సూపరింటెండెంట్ కొట్టె రాజయ్య ఉన్నారు.

పీఆర్ ఏఈగా వరలక్ష్మి

రామగిరి, అక్టోబర్ 18: రామగిరి పంచాయతీ రాజ్ ఏఈగా ఎం వరలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీవో శైలజారాణి తెలిపారు. గతంలో ఇక్కడ పని చేసిన రవీందర్ ఆరు నెలల క్రితం భూపాలపల్లికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న స్థానంలో ముత్తారం ఏఈగా పని చేస్తున్న వరలక్ష్మి బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.

తాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలి

పెద్దపల్లి, అక్టోబర్18: తాగునీటి నాణ్యత పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్షకు సూచించారు. జిల్లా కేంద్రంలోని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ డివిజన్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాగునీటి నాణ్యతను పరీక్షించే జిల్లా లాబొరేటరీ పరిశీలించి, నీటి నాణ్యత పరీక్షల రికార్డులను తనిఖీ చేశారు. ఇక్కడ మిషన్ భగీరథ (ఇంట్రా)ఈఈ గంగాధర శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఓసీపీ 5లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, అక్టోబర్ 18: సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే ఓసీపీ 5 వద్ద మల్టీ డిపార్టుమెంటల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన సంస్థ మన గని, మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశంలో వివిధ అంశాల పై సీఎండీ సందేశాత్మక వీడియోను ప్రదర్శించారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, పీవో చంద్రశేఖర్, ఎస్‌వోఎం రమేశ్‌బాబు, మేనేజర్ అనిల్ గబాలే, అధికారుల సంఘం ప్రతినిధి పెరుమాండ్ల శ్రీనివాస్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఆరెల్లి పోషం, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, కమిటీ సభ్యులు ఆంజనేయులు, రాజన్న, డీవి రావు, పీఎం రవీందర్‌రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న కోరుకంటి చందర్

నేడు జనగామలో వంటా వార్పు

గోదావరిఖని, అక్టోబర్ 18: రైతుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నగరపాలక సంస్థ పరిధి జనగామ గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమం చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. గురువారం జనగామలోని రైతుల కలిసిన ఆయన రైతు సమస్యలపై మాట్లాడారు. ఈ వంటావార్పుకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరు కానున్నారని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ

ఎలిగేడు, అక్టోబర్ 18 : ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాలా శుక్రవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, రికార్డులు, రిజిష్టర్లు పరిశీలించారు. ధరణి ధరఖాస్తులు, వివిధ రకాల సర్టిఫికెట్ల దరఖాస్తులు తక్షణమే పరిశీలించాలని ఆదేశించారు. సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై సమీక్షించారు. తహసీల్దార్ బషీ రొద్దిన్, నాయబ్ తహసీల్దార్ కిరణ్ పాల్గొన్నారు.

22న జాబ్ మేళా

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 18 : జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 22న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో అపోలో ఫార్మసీ కంపెనీ ఆధ్వర్యంలో నిరుద్యోగులను ఇంటర్వ్యూలు చేయనున్నారు. 20 ఫార్మాసిస్ట్ పోస్టులకు (డీ-ఫార్మసీ/బీ-ఫార్మసీ, పీసీఐ), 20 ట్రైనీ ఫార్మాసిస్ట్ పోస్టులకు (డీ-ఫార్మసి/బీ-ఫార్మసి), 20 ఫార్మసీ అసిస్టెంట్ పోస్టులకు ఎస్ఎస్‌సీ పాసై 18 -35 ఏళ్లుండాలి పేర్కొన్నారు. 20 రీ-టెయిల్ ట్రైనీ పోస్టులకు ఎస్ఎస్‌సీ పాసై 18 -26 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని వివరించారు. వివరాలకు 8121262441, 8985336947లో సంప్రదించాలని సూచించారు.

విజయవంతం చేయండి

సుల్తానాబాద్, అక్టోబర్ 18 : రాష్ట్ర పద్మశాలీ సంఘం ఆద్వర్యంలో ఈనెల 20న హైదరాబాద్‌లో నిర్వహించనున్న పద్మశాలీల దసరా మేళాను విజయవంతం చేయాలని జిల్లా అడ్‌హక్ కమిటీ చైర్మన్ వల్స నీలయ్య కోరారు. రాష్ట్రంలోని పద్మశాలీలను ఏకతాటిపైకి తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించేలా నిర్వహించతల పెట్టిన ఆత్మీయ సమ్మేళానానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సభ పోస్టర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో పెగడ చందు, పరుశరాములు, కామని రాజేంద్రప్రసాద్, వల్స భాస్కర్, సతీష్, పెగడ ఐలయ్య, దూడం సతీశ్, నల్ల రాజేశం, పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, హెచ్ఎం

పాలకుర్తి, అక్టోబర్18: జీడీనగర్ యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు. ఈనెల 18 నుంచి20 వరకు వరంగల్ జిల్లా జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున పాల్గొననున్నారు. ప్రతిభ చూపిన బీ రిషిత, అంత్రాచ వురాషియా, ఆస్తాసింగ్‌లను కరస్పాండెంట్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయులు అభినందించారు.

మున్నూరు కాపు సంఘం కార్యవర్గం

ధర్మారం,అక్టోబర్ 18: మున్నూరు కాపు సంఘం మండల కమిటీని ధర్మారంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో ఎన్నుకున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. మండల అధ్యక్షుడిగా తన్నీర్ రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కొత్త మోహన్, కోశాధికారిగా అడువాల రవి, గౌరవ అధ్యక్షులుగా దీటి శ్రీనివాస్, మిట్ట తిరుపతి, కుంటూరు ప్రతాప్, గౌరవ సలహాదారులుగా రాచూరి శ్రీధర్, పెంచాల రాజేశం, ఆవుల శ్రీనివాస్, మంద శ్రీనివాస్, ఎగ్గెల స్వామి, ఉపాధ్యక్షులుగా ముదాం శ్రావణ్ కుమార్, గాండ్ల నరసయ్య, నార ప్రేమ్ సాగర్, గోరువంతుల శ్రీనివాస్, సాన రాజేందర్, కార్యదర్శులుగా ఎడిపల్లి సంతోష్, జంగిలి లక్ష్మణ్, అనుమల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ఆఖరి మహేష్, సాన శంకరయ్య, ఆరె కొమురయ్య, సాయిని కొమరయ్య, చిన్న మల్లేశం ఎన్నికైనట్లు రాజేందర్ తెలిపారు.

ధర్మారంలో చోరీ

ధర్మారం ,అక్టోబర్18: మండల కేంద్రంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. బాధితుడు రాజు, ఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాలిలా ఉనానయి. చింతల రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి శంకరపట్నం మండలం రాజాపూర్‌లోని తన బావమరిది ఇంట్లో శుభకార్యానికి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి లోపలికి వెళ్లారు. బీరువాలోని 38గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 38 వేలు అపహరించారు. శుక్రవారం ఉదయం డ్రైవర్ గంగాధర రవి రాజు ఇంటికి వెళ్లి చూడగా తాళాలు పగలగొట్టి ఉండడంతో చోరీ విషయం వెలుగు చూసింది. ఘటనా స్థలాన్ని పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. సమయంలో డాగ్ స్క్వాడ్ బృందంతో తనిఖీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సామగ్రి అందజేత

జూలపల్లి, అక్టోబర్ 18 : కాచా